18వ వసంతం

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,5 ఫిబ్రవరి 2025 8 పేజీలు

## మంత్రి నారా లోకేష్‌కు

# స్వాగతం పలికిన ఎంపీ పుట్టా మహేష్

**ఢిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో** : కేంద్ర మంత్రులతో చర్చలలో భాగంగా మంగళవారం ఢిల్లీకి వచ్చిన విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ని ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పాల్గొన్నారు.



## స్వామివారి ఆశీస్సులతో

# రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

**- వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పార్థసారథి**

**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శ్రీశ్రీశ్రీ శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి.స్వామివారి రథసప్తమి ఉత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

- తరువాయి 2లో..







# సుప్రీం కోర్టును ఆశ్రయిస్తున్న కొల్లేరు నేతలు

**- ఎంపీ పుట్టా మహేష్ ఆధ్వర్యంలో అడ్వకేట్‌తో సంప్రదింపులు**

**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:** సర్వే నంబర్ల ఆధారంగా కాంటూరు సరిహద్దులు నిర్ణయించకుండా కొల్లేరు ప్రాంత ప్రజల జీవనాధారం దెబ్బతీసే విధంగా 77 వేల ఎకరాల్లో ఇష్టానురాజ్యంగా చేపట్టిన విధ్వంసంపై అత్యున్నత న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించే దిశగా కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం కార్యచరణ రూపొందించింది. దీనిలో భాగంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు మంగళవారం సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డిని కలిసి సంప్రదింపులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేయకుండా కొల్లేరు ప్రాంత ప్రజల పొట్ట కొట్టిన విషయాన్ని, కొల్లేరు ప్రాంతంలో ఆక్రమణలు లేకపోయినప్పటికీ గత ప్రభుత్వ పెద్దలు తెరవెనక ఉండి కొందరు వ్యక్తులతో న్యాయస్థానంలో కేసులు వేయించడం వల్ల ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ మహేష్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వర రెడ్డికి వివరించారు. కొల్లేరు ప్రాంత ప్రజల జీవనానికి ఇబ్బందులు ఎదురైతే తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన

- తరువాయి 2లో..

# సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను చేరుకోవాలి

**- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి**

**- అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టరేటు వీడియోకాన్ఫరెన్స్ నుండి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి, జాతీయ ఉపాధి హామీ పనులు, అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలు ఆధారు నమోదు, రెవెన్యూ సదస్సులు, తదితర 10 అంశాలుపై మంగళవారం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా జిల్లాలో అన్నిమండలాల్లోనీ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గ్రాడ్యుయేటు ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, మొహ మాటలకు పోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రాంతాల్లో రాజకీయ పార్టీలు, నేతలకు సంబంధించిన ప్లేక్సీలు, హోర్డింగ్ లు, గోడరాతలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. ఎటువంటి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,ప్రారంభోత్సవాలు

- తరువాయి 2లో..

# అకాల మృత్యువాత పడుతున్న కోళ్లు ..

**- ప్రమాదం ఏమి లేదంటున్న పశు వైద్యాధికారి శ్రీనివాస్**





**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఇటీవల కోళ్లకు అతి ప్రమాదరమైన వ్యాధిసోకి అకాలమృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఈవ్యాధి ఉభయగోదావరిజిల్లాల్లో ఎక్కువగా ఉంది. వ్యాధి వలన సుమారు 50లక్షల కోళ్లు చనిపోయినట్లు అంచనా వేస్తున్నారు దింతో ఇటు మాంసం ప్రియులు,అటు యజమానులు ఆందోళన చెందుతున్నారు ఈవ్యాధి నిర్ధారణకు ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. అతి స్వల్పవ్యవదిలో అధికసంఖ్యలో కోళ్లు చనిపోవడంతో ప్రజలు భయాందోనలకు గురి అవుతున్నారు. ప్రస్తుతకాలంలో చికెన్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. దింతో చికెన్ రేటు ఆకాశాన్నంటుతున్న తరుణంలో కోళ్లు ఒక్కసారిగా మృత్యువాత పడటం తీవ్ర కలకళం రేపుతుంది. చికెన్ తినడం వలన ఎటువంటి ప్రమాదం లేదు అని చెబుతున్నా ఎదో ఒకరకమైన భయం ప్రజల్లో వెంటాడుతోంది. దీనికి తోడు అవులు,

- తరువాయి 2లో..

## ఎఎంసి చైర్మన్ పదవిపై

# కూటమి నేతల్లో ఆశలు











**- పట్టుపడుతున్న బిజెపి,జనసేన**

**- జనసేన టిడిపి నామినేటెడ్ పోస్టులు పంచుకుంటున్నారని బిజెపి వాదన**

**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌పదవిని పొందేందుకు కూటమి పార్టీ లోని నాయకులు చురుగ్గా పావులు కదుపుతున్నారు. బిజెపి జనసేన టిడిపి మిత్ర పక్షాలుగా ఉన్నప్పటికీ నామినేటెడ్ పోస్టులు తెలుగుదేశం జనసేన పంచుకుంటున్నాయని బిజెపికిప్రాధాన్యతను ఇవ్వటం లేదని ఆపార్టీ వాదిస్తుంది. ఇటీవల నియోజకవర్గంలో 12 సహకార సంఘాలు ఉండగా తెలుగుదేశం ఆరు, జనసేన ఆరు కేటాయించుకున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యసహకార

- తరువాయి 2లో..

# ఎఎంసి చైర్మన్ పదవిపై కూటమి నేతల్లో ఆశలు

**మొదటిపేజి తరువాయి**

సంఘాల అధ్యక్షునిగా జనసేనకు చెందిన మైలా వసంతరావును నియమించారు. వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుని గా జనసేన కు చెందిన గుబ్బల మారాజును నియమించారు. కూటమి పార్టీలో ఉండి ఎమ్మెల్యే అభివృద్ధి కోసం కృషి చేసిన బిజెపి పార్టీని పక్కన పెట్టారని ఆ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే తర్వాత నియోజకవర్గ స్థాయి పదవి అయిన ఏఎంసీ చైర్మన్ కచ్చితంగా బిజెపికి ఇవ్వాలని పై స్థాయిలో పావులు కదుపుతున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా జనసేనకు చెందిన బొమ్మిడి నాయకర్ ఉండటంతో ఏఎంసీ పదవి కావాలని ఒకపక్క తెలుగుదేశం,మరో పక్క బీజేపీతో పాటు జనసేనకు చెందిన వారు కూడా పావులు కదుపుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే మార్కెట్ యార్డ్, దేవాలయ పాలక మండల పదవులను భర్తీ చేస్తానని చెప్పడంతో ఈ నాయకులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. గడచిన ఎన్నికలలో నరసాపురం ఎమ్మెల్యే స్థానాన్ని కూటమి పార్టీలలో జనసేన దక్కించుకుని ఎమ్మెల్యేగా బొమ్మిడి నాయకర్ విజయం సాధించారు. ఈయన విజయానికి కూటమి పార్టీల నాయకులంతా కలిసికట్టుగా పనిచేయడంతో సుమారు 50వేల మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం జనసేన సీనియర్ నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు కు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. నాయకర్ ప్రభుత్వ విప్ అయ్యారు. ఎమ్మెల్యే టికెట్ జనసేనకు ఇచ్చారు కనుక మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి టిడిపి,బిజెపి పార్టీలకు కట్టబెట్టాలని ఆ పార్టీల నాయకులు గట్టిగా పట్టుపడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీప బంధువు జనసేన పార్టీకి చెందిన యువ నాయకుడు పోలిశెట్టి శ్రీనివాస్ కూడా ఈ పదవిని ఆశిస్తున్నట్లు ఆయన అనుచరుగణం చెబుతున్నారు. ఇందుకు తగ్గ ప్రణాళికను సైతం ఆయన సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీ నుండి ఈ పదవిని ఆశిస్తున్న వారిలో నాయకులు చాలామంది ఉన్నారు. టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న పొత్తూరి రామరాజు ఆశీస్సులతో టిడిపి పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మద్దతుతో తీర ప్రాంత నాయకుడు, మాజీ ఎంపిటిసి కొండేటి శ్రీనివాస్ ఈ పదవిని ఆశిస్తున్నారు. గత ఎన్నికలలో టిడిపి తరఫున ఎమ్మెల్యే సీటు ఆశించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజు రామ్మోహన్ నాయుడు తన అనుచరునికి ఏఎంసి చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టు పడుతున్నట్లు తెలిసింది. రామ్మోహన నాయుడు వ్యక్తిగత కార్యదర్శి,ఆ పార్టీ నాయకుడు కొవ్వలి ఫౌండేషన్ సభ్యుడు సంకు భాస్కరనాయుడుకు ఇవ్వాలని అడుగుతున్నట్లు సమాచారం.జనసేన పార్టీకి ఎమ్మెల్యే నాయకర్, టిడిపి ఇన్చార్జిగా రామరాజు ఉన్నందున,పార్టీకి అన్ని రకాల అండదండలు అందిస్తున్నందున తమ వర్గానికి చెందిన సంకు భాస్కరనాయుడుకే ఈ పదవి ఇవ్వాలని రామ్మోహన్ నాయుడు టిడిపి అధిష్టానం దగ్గర గట్టిగా పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఇలా చేసినట్లయితే అందరికీ సమన్యాయం దక్కినట్లు అవుతుందని గట్టిగా వివరించినట్లు తెలిసింది. కూటమి పార్టీలోని బిజెపి విషయానికి వస్తే ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి 2019 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా నరసాపురం బరిలో నిలిచిన పులపర్తి వెంకటేశ్వరరావు (పివిఆర్) ఆశిస్తున్నారు. నరసాపురం నియోజకవర్గం లోని బలమైన సామాజిక వర్గాల్లో అగ్నికుల క్షత్రియుల నుండి ఎమ్మెల్యేగా నాయకుడు ఉన్నందున కాపు సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ పదవి ఇవ్వాలని ఆ సంఘ నాయకులు సైతం తెరవెనుక గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఏఎంసీ చైర్మన్ పదవి కూటమి పార్టీలో ఐక్యత నిలబడుతుందా ? లేక చిచ్చు రేపుతోందా ? అనేది వేచి చూడాల్సిందే !

## అకాల మృత్యువాత పడుతున్న కోళ్లు ..

**మొదటిపేజి తరువాయి**

కుక్కలకు, మచ్చులు రావడం అవి తగ్గాకపోగా కొన్ని చనిపోతున్నాయి. దింతో ప్రజల్లో మరికొంత ఆందోళన మొదలైంది. పౌల్ట్రీ కోళ్ళే కాకుండా ఇళ్లల్లో పెంచుకునే నాటుకోళ్లు సైతం చనిపోతున్నాయి.సుమారు 15 రోజులు నుండి పశువుల ఆసుపత్రిలకు వ్యాధుల బారిన పడిన పశువులు, కోళ్లు అధికసంఖ్యలో వస్తున్నాయని ఇరగవరం పశువైద్యాధికారి డాక్టర్ వి.శ్రీనివాస్ చెప్పారు. చనిపోయిన కోళ్ల శాంపుళ్లను ఏలూరు నుండి భూపాల్ పశు వ్యాధి నిర్దారణ కేంద్రంనకు పంపినట్లు చెప్పారు. కోళ్లకు వచ్చిన వ్యాధి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్ధారణ కాలేదని వివరించారు. పారమ్ కోడి, బ్రాయిలర్

కోళ్లు తినడం వలన ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పారు. ఈ వ్యాధి కోడి నుండి మరొక కోడికి మాత్రమే వ్యాపిస్తుందని, కోడి మాంసం తినడం వలన మనుషులకు ఎటువంటి వ్యాధులు సోకిన దాఖలాలు లేవని డాక్టర్ తెలిపారు. కోళ్లకు ఇటీవల ఏ.వి.ఎన్ మెటాన్యూమో వైరస్, కుక్కలకి పార్వో వైరస్, ఆవులు, ఇతర పశువులకు లాంపిస్కిన్ (చర్మముద్ర వ్యాధి )వైరస్లు ప్రబలిన సకాలంలో వ్యాక్షిన్లు ఇవ్వడం వలన కొంత ప్రమాదం తప్పిందన్నారు త్వరలో కోళ్లకు వచ్చిన వ్యాధి నిర్ధారణ నివేదికలు వచ్చిన వెంటనే మందులు అందుబాటులోకి వస్తాయని డాక్టర్ వి.శ్రీనివాస్ చెప్పారు.

## పౌర సరఫరాల గోదాము తనిఖీ చేసిన జెసి ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగర సమీపంలోని వంగూరు సివిల్ సప్లైస్ బఫర్ గోదాము,ఏలూరు మండల స్థాయి గోదాములను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాము ఇన్చార్జి తో కలిసి రికార్డులను పరిశీలించారు. పేదలకు సంబంధించిన సరుకులను సకాలంలో పంపిణీ చేసేలా చూడాలని ,ఏమైనా అవకతవకలకు పాల్పడినా, అక్రమాలు చేసిన సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ వి.శ్రీలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ ఏస్ ఏస్ రాజుల సమక్షములో ఏలూరు మండల స్థాయి గోదాము నందు ఉన్న నిత్యవసర సరుకుల నాణ్యతా,పరిమాణాన్ని పరీక్షించారు. నిల్వ ఉన్న సీజెడ్ రైస్ పై నివేధిక ఇవ్వవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారిని జెసి ఆదేశించారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2025 పై చర్చ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ద్రవ్య బడ్జెట్ 2025 పై చర్చ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమకాలిక ఆర్థిక , రాజకీయ సామాజిక విషయాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం వుందని తెలి పారు. క్యాంపస్ ఇన్చార్జి మూర్తి గారు ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర ద్రవ్య బిల్లు పై చర్చ లో మంచి ప్రతిభ ప్రదర్శించినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కేంద్ర ద్రవ్య బడ్జెట్ గురించి సమగ్ర విశ్లేషణ చేసి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన వక్తృత్వ పోటీలలోగె లుపొం దిన గగన, హర్షిత మరియు ప్రణిత మరియు వ్యాసరచన పోటీల లో గెలుపొందిన నరసింహకు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు గారి చేతుల మీదుగా జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆన్సర్ అలీ, అధ్యాపకులు నరసింహారావు, స్రవంతి,రమణి ,గుల్షన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నవరపాడు వెంకన్న సన్నిధిలో రథసప్తమి వేడుకలు

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉన్న సప్త అశ్వాల రధా రుడుడైన శ్రీ సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం పైన ఏడు గుర్రాలనుఅధిరోహించిన శ్రీ సూర్యభగవానుడి విగ్రహం ఎప్పుడు కాంతు లీనుతూ కనువిందు చేస్తుంది. ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం రథ సప్తమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి కేశవాచార్యులు ఇతర అర్చక బృందం శ్రీ సూర్య భగవానుడి కి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలను చేశారు.

## స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

**మొదటిపేజి తరువాయి**

తదనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన మంత్రి అనంతరం మంత్రి కొలుసు పార్థసారధికి దుశ్శాలువతో పూల దండలతో సన్మానించిన గ్రామపెద్దలు.మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాల తో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2కోట్లతో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు,స్వామివారి సన్నిధిని సకల సౌకర్యాల తో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని ప్రత్యేక నిధులతో సి,సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కాఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని,జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు,స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## సమన్వయంతో పనిచేసి లక్ష్యాలనూరుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

జరుపకూడదని, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహణకు అలాగే లౌడ్ స్పీకర్లకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు టాయిలెట్లు తదితర వాటిని ఫోటోలు తీసి యాఫ్‌లో పొందుపరచాలన్నారు. ప్రతి కుటుంబానికి జియో టాగింగ్ చేయాలని ఏపీలో నివాసం ఉంటున్న వారిని, వేరే రాష్ట్రంలో ఉన్న వారిని గుర్తించాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పనులు రోజు వారీ వేతనదారుల హాజరును యాప్‌లో పొందుపరచాలన్నారు. వేతనదారులను 25 నుండి 50 మంది వరకు గ్రూపులుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిచోట పనులు జరుగుతూ ఉండాలని, పనులు కల్పించలేదని ఒక్క ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. గోకులం షెడ్లును ఇంకా మొదలు పెట్టని వాటిని వెనువెంటనే ప్రారంభించాలని, రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ షెడ్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా. కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి వై,దోసిరెడ్డి,ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూనాయక్, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు డియల్డివో యం.ప్రభాకర రావు,యన్టీఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటరు డా.జి.కీర్తికిరణ్,ఏపిడి పి.సుజాత, విద్యుత్తు శాఖ సహాయ ఇంజనీరు పి.పద్మశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టును ఆశ్రయిస్తున్న కొల్లేరు నేతలు

**మొదటిపేజి తరువాయి**

తీర్పులో స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించి వారికి న్యాయం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో ధ్వంసం చేసిన 15 వేల ఎకరాల జిరాయితీ భూములు వెనక్కి ఇవ్వడంపై ఒక రిట్ పిటిషన్,తమకు న్యాయం చేయాలని కోరుతున్న కొల్లేరు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజలకు తరుపున మరొక రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి అవసరమైన నివేదికలను ఎంపీ సీనియర్ అడ్వకేట్ నాగేశ్వరరెడ్డికి అందజేశారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు న్యాయ సహాయం అందించడానికి ముందుకు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అసెంబ్లీలో మరోసారి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి అంగీకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ అడ్వకేట్‌ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ,కొల్లేరు ప్రజల పరిరక్షణ సంఘం ప్రతినిధులు సైదు సత్యనారాయణ,నంబూరి శివాజీ రాజు,బలే యేసు రాజు,కొల్లి వరప్రసాద్ (బాబి),ఘంటసాల మహాలక్ష్మి రాజు,బికేఎం నాని, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా 'కూటమి' కృషి చేయాలి

**– ఎమ్మెల్యే బడేటి,పరిశీలకురాలు సునీత, రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా కూటమి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు ఆచంట సునీత,ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే నాయకులనుద్దేశించి మాట్లాడుతూ డివిజన్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు కూటమి పార్టీల్లోని నాయకులతో డివిజన్‌ల వారీగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. రానున్న రోజుల్లో పట్టభద్రులైన ఓటర్లను కలవాలన్నారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయానికి, అత్యధిక మెజార్టీకి అందరూ సమిష్టి కృషి చేయాలని సూచించారు. పార్టీ పరిశీలకురాలు ఆచంట సునీత మాట్లాడుతూ ప్రతిఒక్కరి అంతిమ లక్ష్యం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీయేనని సూచించారు. ఇందుకు ఇప్పటి నుండీ బూత్‌స్థాయి నుండి డివిజన్ స్థాయి వరకూ, డివిజన్ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకూ పూర్తిస్థాయిలో తిరిగి ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్నీ కలవాలని సూచించారు.

ఆర్టీసి విజయవాడ జోన్ – 2 ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరానికి ఘన విజ యాన్ని చేకూర్చేందుకు కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు వలీ,కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెదబాబు,టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,టిడిపి నాయకులు రెడ్డి నాగరాజు,పూజారి నిరంజన్, ఆర్నేపల్లి తిరుపతి, వందనాల శ్రీనివాస్, మారం అను,జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు,సరిది రాజేష్, బొత్స మధు,ఎట్రించి ధర్మేంద్ర,జనసేన రవి, ఇద్దుం చిరంజీవి, బీజేపీ నాయకులు బాడిత నారాయణ రావు, అనిల్ ఆచార్య, నాగ సురేష్ పలువురు కార్పొరేటర్లు,వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల డివిజన్ల ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సౌభ్రాతృత్వం కోసం అహ్మదియ్య ముస్లిం కమ్యూనిటీ కృషి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రపంచ శాంతి స్థాపన కొరకై ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తూ ఏలూరులో పత్రికా విలేఖర్లను కలిసి కమ్యూనిటీ నూరుల్ ఇస్లాం శాఖ ప్రజాసంబంధాల అధికారి ముహమ్మద్ జావిద్ అహ్మద్ పాషా తన పర్యటన ఉద్దేశ్యాన్ని వివరించారు. "ప్రపంచం నేడు చాలా క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ప్రపంచాన్ని శాంతి వైపు నడిపించడం తమ కర్తవ్యంగా భావించి, క్రమం తప్పకుండా భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా శాంతి సౌభ్రాతృత్వాన్ని ప్రోత్సహించడానికి శాంతి సమ్మేళణాలు, సెమినార్లు, చర్చాగోష్టి ,విద్యా వేత్తల, మేధావుల సలహాలు తీసుకొని ప్రపంచ శాంతి స్థాపనకై అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని



వివరించారు. సర్వ ధర్మాల అవతార పురుషులను పరస్పరం గౌరవించుకున్నప్పుడే ప్రపంచంలో శాంతి స్థాపించవచ్చునని అన్నారు.

జిల్లా ప్రెస్ అండ్ మీడియా ప్రతినిధి మునవ్వర్ అహ్మద్ మస్తాన్ మాట్లాడుతూ అహ్మదియ్య ముస్లిం కమ్యూనిటీని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ.స) 1889వ సంత్సరం భారతదేశంలోని, పంజాబు రాష్ట్రం, ఖాదియాన్ నగరంలో స్థాపించి,ఇస్లాం వ్యవస్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివ సల్లం 1400వందల సంవత్సరాల క్రితం చేసిన భవిష్యవాణి ప్రకారం తానే వాగ్దాత్త మసీహ్ నని ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ జిల్లా ఇంచార్జ్ జాఫర్ ఖాన్ సాహెబ్ జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 7మద్యం సీసాల స్వాధీనం

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ మంగళవారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, దగ్గులూరు గ్రామంలో ఎస్ .వెంకట రమణ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకు న్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

# పట్ట భద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికలలో తనను గెలిపించాలి

**– కూటమి ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదు**

**– మాజీ ఎంపి హర్షకుమార్ తనయుడు సుందర్ కుమార్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్ట భద్రుల ఎమ్ ఎల్ సి ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తమ అభ్యర్థులను గెలిపించాలని పట్టబద్రులను ఓటు అడిగే అర్హత కూడా లేదని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు జి వి హర్షకుమార్ తనయుడు పట్ట భద్రుల స్వతంత్ర ఎమ్ ఎల్ సి అభ్యర్థి జి వి సుందర్ కుమార్ అన్నారు. 2024 ఎన్నికల్లో నిరుద్యోగ భృతి అన్నారు. ఆ నిరుద్యోగ భృతి ఒక్కరికీ కూడా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసారు. సూపర్ సిక్స్ పథకాలు మేనిఫెస్టోలో పెట్టి వాటిని అమలు పరచకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం మోసగించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి వి సుందర్ కుమార్ తండ్రి జి వీ హర్ష కుమార్ మాట్లాడుతూ తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్ట బద్రుల ఇండిపెండెంట్ ఎమ్ ఎల్ సి అభ్యర్థిగా తన తనయుడు జివీ సుందర్ కుమార్ పోటీ చేస్తున్నాడని పట్ట భద్రులు విజ్ఞతతో ఆలోచించి తన కుమారుడినీ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్ ఎల్ సి అభ్యర్థిగా మంచి మెజారిటీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేసారు. ఏలూరులో మంగళవారం తన కుమారుడు జివీ సుందర్ కుమార్‌తో బాటు స్థానిక దళిత నాయకులతోకలిసి హర్ష కుమార్ మీడియా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ తన కుమారుడు జి వి సుందర్ కుమార్ నీ ఎమ్ఎల్‌సిగా గెలిపిస్తే శాసన మండలిలో హర్ష కుమార్‌లాగా ప్రశ్నించే గొంతుకలుగా మారి విద్యా వైద్య ఉద్యోగ ఉపాధి వంటి సమస్యల పై ప్రశ్నిస్తాడని అన్నారు. ఈ సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి జివీ సుందర్ కుమార్ మాట్లాడుతూ తనను ఉభయ గోదావరి జిల్లాల స్వతంత్ర పట్ట భద్రులంతా ఎమ్ ఎల్ సి గా గెలిపిస్తే ఉభయ గోదావరి జిల్లాల పరిదిలో ఉన్న 6 పార్లమెంటు నియోజక వర్గాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని చెప్పారు. ఏలూరుకు చెందిన రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి దళిత నాయకులతోనూ, మేధావులతోనూ కలిసి తన మేనిఫెస్టో ను విడుదల చేసారు. ఈ కార్యక్రమాన్ని మాలమహాసేనా జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్,దళిత నాయకులు ఎరికిపాటి విజయ్,రాష్ట్ర మాజీ ఫారెస్ట్ డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్, సరిపల్లి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు,

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో అగ్ని ప్రమాదం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు ఫైబర్ పైప్ లైన్లు అంటుకుని మంటలు ఎగిసిపడ్డాయి, వివరాల్లోకెళ్తే గతంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ కు సంబంధించి మంచినీటి పైపులైను వేశారు, మిగిలిన పైప్ లను ఒక కాళి స్థాలంలో ఉంచగా, గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను అంటించే క్రమంలో ఫైబర్ పైపులు అంటుకుని మంటలు ఎగిసిపడ్డాయి, ఈ మంటలు పై భాగంలో కరెంటు తీగలు ఉండడంతో అల్యూమినియం తీగలు అంటుకొని నష్టం జరిగిందని, పైప్ లైన్ లవిలువ సుమారు రూ 92 వేలు ఉంటాయని అంచనా వేశారు, చుట్టుపక్కల ప్రాంతాల నివాసితులు భయాందోళన గురయ్యారు, సమాచారం అందుకున్న పాలకొల్లు ఫైర్ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను ఆర్పారు.

# ఎల్బీచర్ల ,లక్ష్మణేశ్వరంలో పొలం పిలుస్తోంది



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్బీచర్ల, లక్ష్మణే శ్వరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయశాఖ సంచాలకులు ఈ .అనిల్ కుమారి మాట్లాడుతు వరిలో సస్య రక్షణ యజమాన్యంపై రైతులకు సలహాలు సూచనలపై అవగాహన కల్పించారు.రైతులకు మేలు చేసే మిత్ర పురుగులు అయిన అక్షింతల పురుగు,తూనిగా,సాలీడు,మిడతలు వంటివీ పంట కు హాని కలిగించె శత్రు పురుగులను ఆహారంగా తీసుకొని రైతులకు ఎంతగానో మేలు చేస్తాయన్నారు. వ్యవసాయ అధికారి ఎం సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం పై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. చాలామంది రైతులు కాంప్లెక్స్ ఎరువులను రెండు మూడు కోటాలలో వేస్తున్నారు అలా వేయకూడదని మొదటి కోటాలోని కాంప్లెక్స్ ఎరువులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఇరిగేషన్ ఏఈ మోహన్ కృష్ణ ఏఈఓ లక్ష్మీనారాయణ,వీఏఏ సాయిదుర్గ, గుబ్బల మత్రాజు, కటకంశెట్టి సుభాకరరావు,వాతాడి నారాయణ మూర్తి, మిరియాల వెంకటేశ్వరరావు, కటకం శెట్టి నాగేశ్వరరావు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పూర్తి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వానిదే

**– రాష్ట్ర గృహనిర్మాణ,పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారధి**



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు మంత్రి క్యాంప్ ఆఫీసు నందు చాట్రాయి మండలం చిత్తకూరు గ్రామానికి చెందిన సి,ఎచ్,రాంబాబు ఇటీవల హైదరాబాద్ యశోదా హాస్పటల్లో చికి త్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం వారి కుటుంబ సభ్యులు మంత్రిని కలిసి మెరుగైన వైద్యం అందించమని కోరారు. వెంటనే 2రోజుల్లో రూ,4 లక్షలు చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి రూ,4లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మంత్రి కొలుసు పార్థసారధి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి త్వరలో ఆర్థికసహాయం అందిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకొన్న మంత్రి కొలుసు పార్థసారధికి బాధిత కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.కుటుంబ సభ్యులువారిబంధు మిత్రులు తమ హర్షాన్నికృతజ్ఞతను తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 10న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

### – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 10న అంగన్వాడి, పాఠశాలలు,కళాశాలల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి (డి వార్మింగ్ మాత్రలు) మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లాలోని అన్ని అంగనవాడి, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల పిల్లలు నీరసంగా ఉంటారని శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా ఉంటుందన్నారు. నులి పురుగుల నుండి రక్షణకు సురక్షితమైన మంచినీరు త్రాగడం,భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కొవడం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున డీ వార్మింగ్ మాత్రులను తీసుకోక పోతే ఫిబ్రవరి 17న నిర్వహించే మ్యాప్ ఆఫ్ రోజున తప్పని సరిగా ఇప్పించాలని అన్నారు. జిల్లాలో 3 లక్షల 61 వేల 272 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని,4 లక్షల మాత్రలు స్టాకు సిద్ధంగా ఉందని పిల్లలకు మాత్రలు అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రీయ భాల సురక్ష కో–ఆర్డినేటరు బి.భావన, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూ నాయక్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో–ఆర్డినేటరు డా.జి. కీర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మంగళవారం ఏలూరులోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు, ఖైదీలకు అందిస్తున్న ఆహార, వైద్య, మంచినీరు ,పరిశుభ్రత మొదలైన వసతులు పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడుతూ పోలీసు వారు అరెస్టు చేసేటప్పుడు అరెస్టు విషయాన్ని దగ్గర బంధువులకు గాని స్నేహితులకు గాని తెలియపరచాలని,కేసు వివరాలకు సంబంధించిన పత్రాలను సంబంధిత ముద్దాయిలకు అందజేయాలని, ఇది ఖైదీల హక్కని లేనిపక్షంలో సంబంధిత మెజిస్ట్రేట్ ముందు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. అలాగే అవసరమైన ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి, న్యాయ సహాయం అందిస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కారాగారం సూపరింటెండెంట్ సిహెచ్.ఆర్.వి స్వామి,జైలర్లు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి పురస్కరించుకొని సూర్యనారాయణ స్వామికి కళ్యాణోత్సవం



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో మాఘ మాసం రథసప్తమి పురస్కరించుకొని సూర్య నారాయణ స్వామికి విగ్నేశ్వరపూజ, అనంతరం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు ఫలారసలతో ఆలయ ప్రధాన పురోహి తులు సత్యనారాయణ శర్మ బాలు శర్మ అర్చక త్వంలో విశేషముగా అభిషేకములు నిర్వహిం చారు. ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ నున్న బాలా త్రిపుర సుందరరావు, ఆలయ సెక్రెటరి ఆలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి నీరాజన మంత్రపుష్పం,విశేషంగా అలంకరణ చేయడం జరిగింది. పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. అనంతరం కొంపెల్ల రామం బ్రహ్మోతవంలో పుసరపు లక్ష్మణరావు దంపతులచే శాంతి కళ్యాణం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ రథసప్తమి పురస్కరించుకుని మంగళవారం తాడేపల్లిగూడెంలో ఉన్న ఏకైక సూర్య ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకం చేస,స్వామివారి కళ్యాణం చేసి పట్టణం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లెపర రాము, సెక్రటరీ నన్ను సుందరం,కోశాధికారి భోగవల్లి రమేష్ ఆలయ సెక్రెటరీ ఆలపాటి సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు, కే ఆంజనేయులు పచ్చిపులు అప్పారావు,నున్న నాని ఆర్యవైశ్య మహిళా సంఘం వనితా క్లబ్ సభ్యులు భోగవల్లి శ్యామల, వాసవి వనితక్లబ్ పూర్వాధ్యక్షురాలు, మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ నున్న శ్రీ నాగలక్ష్మి అనేకమంది భక్తులు పాల్గొన్నారు

## హాలో బీసీ - ఛోలో ఢిల్లీకి బీసీ నాయకులు పయనం



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** నియోజకవర్గ నుండి మంగళవారం ఉదయం బయలుదేరి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ముద్దాడ గణేష్ యాదవ్. జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్. ఈనెల 6 వ తేదీన న్యూ ఢిల్లీలో ఉన్న ఏపీ భవన్‌లో జరుగు ఓబీసీ రిజర్వేషన్లు పై చర్చ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పార్లమెంటులో ఉన్న 110 మంది ఎంపీలు. 5 మంది కేంద్ర మంత్రులు సమక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య .రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గ నరేష్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు, పాలకొల్లు పట్టణ మహిళ అధ్యక్షురాలు కోరుకొండ సంతోషి. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అంగర దేవ కుమార్.బీసీ నాయకులు కోరుకొండ సుబ్బారావు.కోపర్తి మురళీకృష్ణ, కోట్ల సూర్యనారాయణ. కె.కళ్యాణ్ పండు,కృష్ణ, తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు న్యూ ఢిల్లీ వెళ్లిన వారిలో ఉన్నారు,

## సూర్యోదయ వేళలో సూర్య నమస్కారాల వలన అధిక ప్రాణవాయువు



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : సూర్యోదయ వేళలో సూర్య నమస్కారాలు చేయడం వలన గాలిలో ప్రాణవాయువు అధికంగా ఉంటుందని అది జీవరాశికి ఎంతో అవసరమని ఉపాధ్యాయులు తనికెళ్ల సత్య రవికుమార్ పేర్కొన్నారు. రథసప్తమి సూర్య భగవాన్ జయంతి పురస్కరించుకొని వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలలో విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు చేయిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సూర్యో దయ వేళ అత్యంత ప్రాణవాయువు లభిస్తుందని సూర్య నమస్కా రాలలో వ్యాయామం ఉండటం వలన శారీరిక మానసిక ఆరో గ్యం కలుగుతాయని శారీరక దృఢత్వం పొందుతారని అన్నారు. కళాశాలలో సూర్య నమస్కారాలును విద్యాభ్యాసంగా చేయాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానా చార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం,వి కామేశ్వరి, కే గౌరీ శ్రీ,వి మనోహర్ రెడ్డి,పి అమల, పి.సాయి స్నేహిత, తెల్లం కృష్ణవేణి, పండు భవాని, సాయి జగదాబిక విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండె వ్యాధి గ్రస్తులకు ఏరియా హాస్పిటల్‌లో తక్షణ వైద్యం

### – సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ఆషాడే కార్యక్రమంలో ఏఎన్ఎం లకు. ఎం ఎల్ హెచ్ పి లకు. హెల్త్ అసిస్టెంట్లకు. ఆశా కార్యకర్తలకు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గుండె వ్యాధిగ్రస్తులకు ఏరియా హాస్పిటల్ నందు తక్షణ వైద్య సహాయం. తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన. ప్రత్యేక వైద్య సేవలు పైన అవగాహన కల్పించారు. వైద్య సేవలు అందించుటలో ఏ విధమైనటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా వైద్య సిబ్బందికి తెలియజేశారు. జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కె వై ఎన్ వర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికైనా గుండె సమస్యలు ఛాతిలో నొప్పి. చెమటలు పట్టుట. గుండెల్లో మంట. తదితర లక్షణాలు ఉంటే వెంటనే మొదట మూడు గంటల్లోపు ఏరియా హాస్పిటల్ కి తీసుకు వచ్చిన ఎడల వారికి ప్రథమ చికిత్సగా ప్రభుత్వం సెమి ప్రోగ్రాం ద్వారా 60 వేలు ఖరీదు చేసే టెనిస్ట్ ప్లేస్ 40ఎంజి ఇంజక్షన్ చేయుట జరుగుతుందని దీనివల్ల వ్యాధిగ్రస్తుణ్ణి ప్రాణాపాయం నుంచి రక్షించ వచ్చని తెలిపారు. అనంతరం ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ కుమార్. డాక్టర్ ఎం నవ్య జీవన్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వర రావు. డి కమల తదితరులు పాల్గొన్నారు,

## వై యస్ పాలెం లోరధ సప్తమి వేడుకలు



నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని యర్రం శెట్టి వారి పాలెం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి ఘనంగా నిర్వ హించారు. స్వామి వారికి అభిషేకములు పూజా కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని రథం మీద గ్రామం లో బ్రహ్మోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగ ముత్యమాంబ ,బాబులు,బాబ్జి, పాండురంగ కోనప్ప రెడ్డి చంటి తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# విపత్తులను ఎదుర్కోవడానికి నివేదికను సమర్పించాలి

**– సిఐఐ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన**



**భీమవరం,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరిజిల్లాలోని వాతావరణ మార్పులు, చేపట్టవలసిన చర్యలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి మంగళవారం జిల్లాకు వచ్చిన సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) బృందం తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమై కొంత సమయం చర్చించారు. సీఐఐ బృందం వాతావరణంలో మార్పులు, వాతావరణ కాలుష్యం, పర్యావరణం,సస్టైనబులిటీ, అగ్రికల్చర్ అండ్ వాటర్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తుఫానులు,గోదావరి,ఎర్ర కాలువకు వరద నీరు కారణంగా ఎనమదుర్రు డ్రైన్ ద్వారా నందమూరి అక్విడెక్ట్ నుండి జిల్లాలోని డ్రైన్ లకు పెద్ద ఎత్తున నీరు చేరడం, అలాగే ఉప్పుటేరు సముద్రంలో కలిసే ప్రాంతంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాతావరణ పరిస్థితులు, త్రాగునీటి వనరుల కలుషితం, విదేశాలకు వలసలు, తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో ప్రధానంగా వరి సాగు, ఆక్వాకల్చర్,వాటి అనుబంధ కంపెనీలు ఉన్నాయని తెలిపారు. గోదావరి వెస్ట్రన్ డెల్టా కింద కాలువలు సుమారు 2వేల కిలో మీటర్లు డ్రైనేజీ సిస్టం సుమారు 15వేల కిలోమీటర్లు వున్నాయని వివరించారు. గోదావరి వరద పరిస్థితులపై స్థానిక ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావడం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యనమదుర్రు డ్రైన్ కు వరద నీరు చేరడంతో పంట పొలాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని,అలాగే తాగునీటి వనరులు కూడా కలుషితం అవుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో న్యూఢిల్లీ సిఐఐ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ స్వాతి సులగన,డిప్యూటీ డైరెక్టర్ జెస్సే ఎఇనపర్తి,జిసిఆర్ ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో చేయూతనివ్వాలి

**– 1ఎం1బి ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 1ఎం1బి (వన్ మిలియన్ వన్ బిలియన్) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో మంగళవారం సమావేశమై జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. జిల్లా యంత్రాంగం నుండి మీ సంస్థకు అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెండు, మూడు మండలాల్లో మహిళలు ఉపాధి కొరకు ఎక్కువగా విదేశాలకు వలసలు వెళ్తున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా శిక్షణను అందించాలని సూచించారు. 1ఎం1బి సంస్థ డైరెక్టర్ అభిరామ్ మాట్లాడుతూ స్కిల్ అండ్ జాబ్ రెడీనెస్ కొరకు మా సంస్థ పనిచేస్తుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం మేనేజర్ రెహెమ, జిల్లా హెడ్స్ జాన్, సాగర్ పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్సీ స్వతంత్ర అభ్యర్థి భీమేశ్వర రావు



**కాకినాడ/ ఏలూరు,మేజర్న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ గా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఎంఎల్సీగా గెలిపించ వల్సిందిగా కోరారు.కాకినాడ కోర్టులో బార్ అసోసియేషన్ నాయకులను, న్యాయవాదులను కలిసి కలిసి కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.

# రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నిధులు :

## ఎమ్మెల్యే బాలరాజు హర్షం



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్ :** రైల్వే బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు అత్యధికంగా నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు రైల్వే ప్రాజెక్టుల కోసం కేంద్ర బడ్జెట్లో రూ.9,417 కోట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఇంతటి భారీ నిధులు కేటాయించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ అని అన్నారు. విశాఖ తిరుపతి నెల్లూరు రాజమండ్రి రైల్వే లైన్లు అభివృద్ధికి రూ.1132 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు రాష్ట్ర ప్రజలు అండగా ఉండాలని కోరారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి మోడీకి రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రానున్న నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రం సంక్షేమంతో పాటు అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానానికి ఎదగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రీ సర్వే, రెవెన్యూ సదస్సుల ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

**– అధికారులకు జేసి టి రాహుల్ కుమార్ ఆదేశం**



**భీమవరం,మేజర్న్యూస్:** మంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజన్ అధికారులు తాహసిల్దార్, మండల సర్వే అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని జరిగిన రీ సర్వే గ్రామసభలు, రెవిన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల నుండి వచ్చిన పిటిషన్లు ముటేషన్స్ భూ హక్కులకు సంబంధించినవి పిటీషన్లను తహసిల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. త్వరగా పరిష్కారమయ్యేలా వీఆర్వోలు,ఆర్ఐలు సర్వే అధికారులతో సమన్వయం తో పనిచేసి సంబంధిత పిటీషన్లు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని పరిష్కారం అయినవి ఇంకా చేయవలసినవి ఎన్ని ఉన్నాయి,ఆలస్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయిలో పరిష్కారం చేయవలసిన సమస్యలకు సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారుల నుండి రప్పించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లుకు సూచించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్ సంబంధించి ఓటు నమోదుకు జనవరి 31,2025 నాటికి వచ్చిన దరఖాస్తులు అన్ని పరిశీలించి కాకినాడ రెవిన్యూ అధికారికి ఆమోదం కొరకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డి.టిసన్యాసిరావు,ఈడీఎంఎం.కిరణ్, పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలు

**– పెద్ద సంఖ్యలో పాల్గొన్న యోగా సాధకులు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రథ సప్తమి సందర్భంగా సామూహిక సూర్య నమస్కారముల కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆరా ఫౌండేషన్ వారి పర్యవేక్షణ లో తాడేపల్లిగూడెం సత్య సాయి విద్యాలయం లో ఘనంగా గా నిర్వహించారు. ఈ సందర్భం గా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టీటీడీ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం వారి సమక్షంలో సత్యసాయి విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యాలయం నిర్వాహకులు విష్ణుమూర్తి వారి ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో ఆరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, యోగ కోచ్ కరిబండి రామకృష్ణ, వారి శిష్యులతో కలిసి సూర్య నమస్కారములు సాధన చేయించారు. ఈ సందర్భంగా పట్టణంలో యోగ సాధకులు విద్యార్థులతో కలిసి సూర్య నమస్కారములు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాదం సత్యనారాయణ, వీరభద్ర స్వామి, చిక్కాల అంబిక, సుభద్ర గుప్తా, సుజాత, జయమణి, అమ్మాజి, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఒక నామినేషన్ దాఖలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఏలూరుకు చెందిన ములకల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్లో తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ఏలూరుకు చెందిన ములకల శ్రీనివాస్ ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అభ్యర్థి ములకల శ్రీనివాస్తో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ స్థానిక గుడ్ సమరిటన్ కాన్సర్ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి రహదారి భద్రతకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ఎలా ప్రాణాలు కాపాడుకోవచ్చున్నారు. రహదారి భద్రతా నియమాలు, ప్రమాదానికి గురైన వారికి ప్రథమ చికిత్స చేసే విధానం పై అవగాహన కలిగించారు. అతివేగం ప్రమాదకరమని, మద్యపానం చేసి వాహనాలను నడపరాదని తెలియజేసారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగించిన క్లాప్ ఆటోల డ్రైవర్లను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమం




**ఏలూరు,మేజర్ న్యూస్:** అక్రమంగా తొలగించిన క్లాప్ ఆటోల డ్రైవర్లను విధుల్లోకి తీసుకొని పక్షంలో ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్ హెచ్చరించారు. అక్రమంగా తొలగించిన క్లాప్ ఆటోల డ్రైవర్లను వెంటనే విధులకు తీసుకోవాలని కోరుతూ నేడు క్లాప్ ఆటోల డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ మాట్లాడుతూ రోజు రోజుకు పట్టణాలు, నగరాల జనాభా పెరుగుతోందని, ప్రజల పారిశుద్ధ్య అవసరాలు పెరుగుతున్నాయని, దానివల్ల క్లాప్ ఆటోలు పెంచి పట్టణాల పరిశుభ్రతకు పాటుపడాల్సిన అధికారులు,ప్రభుత్వం ఉన్న వాహనాలను తొలగించడం అవివేకమని విమర్శించారు. ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఆయన తెలిపారు. సిఐటియు అనుబంధ సంఘాలన్నీ క్లాప్ ఆటోల డ్రైవర్ల ఉద్యమానికి మద్దతుగా నిలబడతాయని ఆయన తెలియజేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ అధికారులు పాలకవర్గం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా క్లాప్ ఆటోల డ్రైవర్లను తొలగించడం అన్యాయం అన్నారు. ఆటో,ట్రాలీ డ్రైవర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.గోపి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జానుబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు జి.రాజు కార్యదర్శి బి.శ్రీను,హరీష్,గణేష్, సుగుణ రావు,పుష్పరాజు,జోజి తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్‌కు అందజేశారు.

# సిపిఎం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులుగా రవి,నాగమణి ఎన్నిక





**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఎం రాష్ట్ర నూతన కమిటీ లోకి ఏలూరు జిల్లా నుండి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మొడియం నాగమణి ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1,2,3 తేదీల్లో నెల్లూరు పట్టణంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. చివరి రోజు మూడో తేదీన సిపిఎం రాష్ట్ర నూతన కమిటీని హాజరైనటు వంటి ప్రతినిధులు ఎన్నుకున్నారని, అందులో జిల్లాకు చెందిన ఎ.రవి, మొడియం నాగమణి ఉన్నారని అన్నారు. రాష్ట్ర మహాసభలకు ఏలూరు జిల్లా నుండి ఎంపికైన 21 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవోకు నిర్వాసితుల వినతుల వెల్లువ





**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పోలవరం ఆర్‌అండ్‌ఆర్ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారుల పిలుపు మేరకు అనేక సంవత్సరాలుగా నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యపై ఐటీడీఏ పీవో రాములు నాయక్‌కు వినతీ పత్రాలుసమర్పించారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయానికి అనేక గ్రామాల నుండి నిర్వాసితులు భారీగా తరలి వచ్చారు. రాజకీయ పార్టీల కతీతంగా నాయకులు సైతం చేరుకొని పీవో కు వినతులు సమర్పించారు. ప్రాజెక్టు 41.15,45.72 కాంటూరు లెక్కలతో సంబందం లేకుండా నిర్వాసితులందరికీ ఆర్ అండ్ ఆర్ వర్తించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఐ మండల నాయకులు పీఓ ను కలిసి నిర్వాసిత సమస్యలను విన్నవించారు.మిగులు భూములకు భూ నష్ట పరిహారం అందించాలని, కటాఫ్ డేట్ ఎత్తివేసి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని పేర్కొన్నారు.జగన్నాథ పురం గ్రామంలో తొలగించిన 140 మంది నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ అందిం చాలని,నడిమి గొమ్ము కాలని 23, వేలేరుపాడు ప్రధాన సెంటర్‌లో 94 మంది నిర్వాసితులను ఆర్ అండ్ ఆర్ జాబితాలో చేర్చి ప్యాకేజీ చెల్లించాలని పేర్కొన్నారు. సీపీఎం , వైసీపీ నాయకులు సైతం నిర్వాసితుల సమస్యలపై పీఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పీఓ నిర్వాసితుల తో మాట్లాడారు.నిర్వాసితుల సమస్యలను జిల్లా అధికారులకు చేర వేసి సాధ్య మైనంత త్వరగా పరిష్క రిస్తామని హామి ఇచ్చారు.

# 6న పట్టిసం మహాశివరాత్రి ఉత్సవ కమిటీ రెండవ సమావేశం

**– కమిటీ చైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎం.వి.రమణ**

**పోలవరం,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా పట్టిసం శ్రీవీరేశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు విస్తృత సౌకర్యాలు కల్పించే విషయంపై ఈనెల 6వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు పట్టిసం శ్రీవీరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మహాశివరాత్రి ఉత్సవ కమిటీ రెండవ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎం.వి. రమణ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 25వ తేదీ నుండి 27 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరుగుతుంద న్నారు. ఈ దృష్ట్యా సంబంధిత అధికారులందరూ సదరు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

# మంత్రి గొట్టిపాటితో విప్ నాయకర్ భేటీ



**భీమవరం/నర్సాపురం,మేజర్ న్యూస్ :** భీమవరంలోని విష్ణు కళాశాల కాన్ఫరెన్స్ హాల్లోమంగళవారం పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, ఏపీ విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొని నరసాపురం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు, ఇతర సమస్యలపై మాట్లాడారు.

# ఘనంగా రథ సప్తమి ఉత్సవాలు



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** మండల పరిధిలో లింగపాలెం గ్రామ పంచాయతీలో రథసప్తమి సందర్భంగా,భక్తాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జూపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారు భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే అన్న సమారాధన కార్యక్రమన్ని ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

# ఆశ్రం క్యాన్సర్ కేర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భముగా ఆశ్రం క్యాన్సర్ కేర్, ఆశ్రం హాస్పిటల్స్,లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 10గం.ల నుండి మ 1గం.ల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఆశ్రం క్యాన్సర్ కేర్, ఆశ్రం హాస్పిటల్స్,వివిధ విభాగములకు చెందిన వైద్యులు,క్యాన్సర్ నిపుణులచే ఈ స్క్రీనింగ్ శిబిరం నందు ఉచితంగా వైద్య సలహాలు అందించి, అవసరమగు వైద్య పరీక్షలైనటువంటి పాప్ స్మియర్, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, ఎక్స్- రే వంటి తదితర పరీక్షలను డాక్టర్ సలహామేరకు ఉచితం గా చేశారు. చికిత్సకన్నా నివారణ మేలు అనే నినాదమును ప్రాతిపదికగా నిర్వహించిన ఈ శిబిరంనకు విశేష స్పందన వచ్చినది. ఈ శిబిరం నందు నోటి క్యాన్సర్, థైరాయిడ్,రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రేగు క్యాన్సర్, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లుకు వైద్యులు తమ సలహాలు అందించి వివిధ వైద్య పరీక్షలు సూచించారు.

ఏలూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లవల్లి చలపతి రావు,వారి కార్యవర్గ సభ్యులు పాల్గొని సేవలు అందజేసారు. 122 మంది రోగులు ఈ శిబి రము ద్వారా సేవలు పొందారని, వివిధ విభాగముల ద్వారా వారికి అవసరమగు చికిత్సలు అందజేస్తామని వైద్యులు తెలిపారు. ఈ శిబిరములో అంకాలజి వైద్యులు డా.శైలజ, డా.సింధు, డా.కణ్మణి ఇతర విభాగాలకు చెందిన వైద్యులు సేవలు అందజేసారు.

# రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో నిధులు

**– రూ.9,417 కోట్ల కేటాయించడంపై బిజెపి నేత జక్కంపూడి హర్షం**



**మేజర్ న్యూస్:** రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల నిధులు కేటాయించడం పట్ల దక్షిణ మధ్య రైల్వే విజయవాడ జోన్ డీఆర్‌యూసీసీ మెంబర్,బీజేపీ సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కంటే 11 రెట్లు అధికంగా ఈ నిధులను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేటాయించారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.84,559 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటికే 74 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయగా,1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. అదనంగా,రాష్ట్రంలో 100 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో 200 వందే భారత్ రైళ్లు, 100 నమో భారత్ రైళ్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. అమృత్ భారత్ రైళ్లు కూడా ప్రారంభం కానున్నాయని, ఇవి ప్రయాణికులకు సౌకర్యవంతమైన , వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని చెప్పారు. ఎర్రుపాలెం–నంబూరు మధ్య అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్ నిర్మాణం వేగవంతం అవుతుందని, ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ,బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలకు జక్కంపూడి కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# గుర్రపు డెక్క నుండి నార తీసి బహుళ ప్రయోజనాలకు వినియోగించాలి

**– గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం సమావేశమై గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసే ప్రాజెక్టుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గుర్రపు డెక్కన్ తొలగించడానికి ప్రతి ఏటా సుమారు రూ.5 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతుందని, అలాగే పెద్ద ఎత్తున క్రిమిసంహారక మందులను కూడా వినియోగించడం జరుగుతుందన్నారు. వీటి వాడకం వలన త్రాగునీటి మనరులు కలుషితం కావడం జరుగుచున్నాయని, అనారోగ్యానికి కూడా దారి తీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటువంటి చర్యలకు స్వస్తి పలికేలా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి గుర్రపు డెక్క నుండి నారను తీయడం, కంపోస్టుగా మార్చడం, తదితర బహుళ ప్రయోజనాలుగా వినియోగించేలా ప్రాజెక్టును రూపొందించి సిద్ధం చేయాలని గ్రామీణ్ ఫౌండేషన్ ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామీణ్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ అనిత యాదవ్, నాలెడ్జ్ ఆఫీసర్ సల్లపూడి డేవిడ్ బ్రైనేర్డ్, ఎస్.పి ఎం.ఆనంద్, ఆగ్రోమిస్ట్ తివారి, ఎంటర్ప్రైజెస్ మేనేజర్ శుభసిస్, తదితరులు పాల్గొన్నారు.

# 6న నిల్వా ఉన్న రేషన్ బియ్యం బహిరంగ వేలం



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని ఈ నెల 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి రూ.20 చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5వేల ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# శ్రీ పెద్దింటి అమ్మవారి భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు



**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుచున్నవి, ఉత్సవాలు మార్చి 1 నుండి 13తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగును. ఈ జాతర మహొత్సవం నకు సంబంధించిన అధికారులు మంగళవారం కైకలూరు తాసిల్దార్ కార్యాలయం నందు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ అచ్యుత అంబరీష్ తాసిల్దార్ ఇబ్రహీం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ రూరల్ ఎస్సై రాంబాబు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వివిధ శాఖల డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ కొన్ని సలహాలు సూచనలు చేశారు. పై విషయములన్నీ తదుపరి సమీక్ష సమావేశంలోపు అన్ని రకాల చర్యలు భక్తులకు ఇబ్బంది కలగకుండా సర్కార్ కాలవ పై నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా సూచనలు చేశారు. అనంతరం శ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదములు అందజేసినారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైయన్ కళాశాలలో ఉత్సాహంగా సాగుతున్న సమైక్యత శిబిరం



నరసాపురం,మేజర్ న్యూస్: స్థానిక వైయన్ కళాశాలలో ఈ నెల 3 నుండి ప్రారంభమైన జాతీయ సమైక్యత శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. దేశంలోని 12 రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం యోగ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛభారత్ లో భాగంగా కళాశాల గ్రౌండ్‌తో సహా పూర్తిగా శుభ్రపరిచారు. మధ్యాహ్నం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. పార్థసారథి, రాహుల్ జైన్, గంధం శ్రీరామకృష్ణ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు అతిథులకు సత్కారం చేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ చింతపల్లి కనకారావు, కోశాధికారి పోలిశెట్టి రఘు రామారావు, ఎన్ ఎస్ ఎస్ అధికారులు యాకోబు, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీ బుధవారం ఏలూరు 1 వ పట్టణం లో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి వైఎంహెచ్ హాల్ ఫీడర్ 11కెవి వెన్న వల్లివారి పేట ఫీడర్లకు లైన్ షిఫ్టింగ్ నిమిత్తం ఈనెల 5వ తేదీ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల కోటదిబ్బ ,మెయిన్ బజార్ ,పాండురంగ థియేటర్, అగ్రహారం, మార్కెట్, కెనాల్ రోడ్,సత్యనారాయణ పేట,లంబాడి పేట,వెన్నవల్లి వారి పేట,భావిశెట్టి వారి పేట నల్ల దిబ్బ పరిసర ప్రాంతాలలోవిద్యుత్ సరఫరా నిలిపివేయబడునని,కనుక వినియోగదారులు సహకరించ వలసినదిగా అంబేద్కర్ కోరారు.

# ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్‌ని గుర్తించవచ్చు



**భీమడోలు,మేజర్ న్యూస్:** ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్‌ని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్యను అదిగమించవచ్చునని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్. సునీత అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. క్యాన్సర్‌ను అరికట్టే క్రమంలో నినాదాలు చేస్తూ ప్రజలు ,ప్రజా ప్రతినిధులు, ఇతరుల భాగస్వామ్యంతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రపు పర్యవేక్షకులు మాట్లాడుతూ,2025-27 సంవత్సరాల గాను యునైటెడ్ అండ్ యూనిక్ థీమ్.తో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేర ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళలలో బ్రెస్ట్ ,ఊపిరితిత్తులు పెద్ద పేగు క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయన్నారు.

# తక్షణమే పెనుమాకలంక రహదారి మరమ్మత్తులు చేయాలి

**– సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విజ్ఞప్తి**



**మండవల్లి,మేజర్ న్యూస్ :** మండవల్లి మండలం పెనుమాకలంక నుండి సిద్ధాంతం వరకు కొల్లేరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా రహదారిని తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని రోడ్లు నిర్మించాలని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెనుమాక లంక గ్రామంలో మూడు నాలుగు గ్రామాలు చెందిన కొల్లేరు గ్రామాల పెద్దల సమావేశంలో గ్రామ సర్పంచ్ ముంగర నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్ధాంతం నుండి పెనుమాకలంక వరకు ఆర్ అండ్ బి రోడ్డు అని రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ అభయ అరణ్య అధికారులు రోడ్డు నిర్మాణానికి సహకరించడం లేదని ప్రజాప్రతినిధులు పేర్కొనడం చాలా బాధాకరంగా ఉందని జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిపాటి వర్షానికి పెనుమాక లంక, చుట్టుపక్కల గ్రామాల నుండి ఏలూరుకి ఆసుపత్రులకు కానీ, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని కొల్లేరు పెద్దలు సిపిఐ నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. కొల్లేరు ప్రజల జీవనోపాధికి అవకాశం కల్పించుటకు సిపిఐ పార్టీగా రాష్ట్ర ప్రభుత్వం తోనూ జిల్లా కలెక్టర్ తోను స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడడం జరుగుతుందని కొల్లేరు ప్రజలకు కృష్ణ చైతన్య భరోసా ఇచ్చారు. పెనుమాక లంక తదితర గ్రామాల కొల్లేరు ప్రజలకు,వారి సమస్యల పరిష్కారానికి సిపిఐ చేపట్టే కార్యక్రమంలో కొల్లేరు పెద్దలు, ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,ఏఐటియుసి నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, కొల్లేరు గ్రామాల పెద్దలు ఘంటసాల నాగరాజు,ముంగర బాజీ,బలే కాసులు, గంగుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.